శ్రీ తిరుమల తిరుపతి

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య చరితము



గ్రంథకర్త : పుల్లేటికుర్తి ఈశ్వరాచారి

# శ్రీ తిరుమల తిరుపతి
# శ్రీ వేంకటేశ్వరస్వామి వారి
# దివ్యచరితము

గ్రంథకర్త

పుల్లేటికుర్తి ఈశ్వరాచారి

0866-2434715

శ్రీ విజయలక్ష్మి పబ్లికేషన్స్

అరండల్‌పేట, జానీవీధి,

విజయవాడ - 2

**శ్రీ తిరుమల తిరుపతి**

**శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యచరితము**

**పుల్లేటికుర్తి ఈశ్వరాచారి**

ముద్రణ : **ఏప్రియల్ - 2011**

సర్వహక్కులు పబ్లిషర్‌వి

వెల : రూ. **116-00**

టైప్ సెట్టింగ్ :

**పూర్ణిమ ఇమేజస్**

ప్రింటింగ్ :

భవాని ఆఫ్‌సెట్

విజయవాడ-2

ప్రతులకు :

**శ్రీ విజయలక్ష్మి పబ్లికేషన్స్**

అరండల్‌పేట, జానీవీధి,

విజయవాడ - 520 002

# ముందుమాట

హిందూమతమునకు పరమ ప్రమాణము వేదము. ఇది మొదట ఒకటే గ్రంధము అయినప్పటికి, అల్పబుద్ధులును, అల్పాయుష్కులగు నేటి కలియుగ ప్రజల ఉపయోగము కొరకు వేదవ్యాస మహర్షిచే నాలుగు భాగములుగా విభజింపబడినది.

వేదభాష అతిప్రాచీనము అగుటచే దానిని అర్థము చేసుకొనుట అంత సులభము కాదు. వేదమంత్రముల ఉచ్చారణకూడా కష్టసాధ్యమే. కావుననే వేదము మన అందరికిని అందుబాటులో లేదు.

ఈ వేద విద్యను ప్రజాసామాన్యమునకు అందజేయుటకు కొంతమంది మహర్షులు శాస్త్రములు అనబడు గ్రంథములను రచించిరి. ఈ శాస్త్రములు హిందూమతమునకు రెండవ ప్రమాణము.

కాలము గతించిన కొలది ఈ శాస్త్రములను కూడా ప్రజలు అర్థము చేసుకొను శక్తి లేకపోవుటచే వ్యాసభగవానుడు వేదశాస్త్రములందలి అర్థములను ప్రతిపాదించుచూ సులభశైలిని కథారూపమున అందలి వివిధ బోధలను ప్రజలకు అందజేయుటకు ప్రసిద్ధ పురాణములను రచించెను.

ఈ ప్రసిద్ధ పురాణములయందు భగవంతుని సృష్టిక్రమమును, అందు ఆ భగవంతుని అద్భుతలీలలు, మహాత్మ్యములు, దేవతలు, రాక్షసులు, మనుష్యులు, పశుపక్ష్యాదులు మొదలగు వివిధ పాత్రలద్వారా ఆయన ఈ జగన్నాటకము ఆడు విధమును, అనాదికాలమునుండియూ భరత భూమియందు వసియించు వివిధ ప్రజలయొక్క సాంఘిక, నైతిక, ఆధ్యాత్మిక జీవితముల గూర్చియూ విపులముగా చర్చించబడినవి. ఇవి వైదిక మతమునకు మూడవ ప్రమాణము.

ఇక ఇతిహాసములు అనునవి నాలుగవ ప్రమాణము. ఇతిహాసములు అనగా ఒక దివ్యపురుషుని యొక్కగాని, అట్టి దివ్యపురుషుడు ఉదయించిన వంశముయొక్క గాని సంపూర్ణ చరిత్రము. అట్టి సంపూర్ణ చరిత్రమే ఈ గ్రంథరాజమగు శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య చరితము.

శతాబ్దాల చరిత్రగలది శ్రీ తిరుమల తిరుపతి పురాణ ప్రసిద్ధ పుణ్య క్షేత్రము. ఆ క్షేత్రస్వామివారు అయిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి అద్భుత చరిత్ర, లీలలు మరియు వారు చూపు మహాత్మ్యములు ఈ గ్రంథమునందు బొమ్మలతో సహా అత్యంత అద్భుతముగా వర్ణింపబడినవి.

కలియుగ శ్రీ వైకుంఠము శ్రీ తిరుమల తిరుపతి దేవుని దర్శన భాగ్యము వలన మనము నిత్యమూ తెలిసీ, తెలియక చేసెడి పాపములు పటాపంచలు అవుతాయి.

కలియుగ ప్రత్యక్షదైవము, కొలిచిన వారికి కొంగు బంగారము, ఆపద మొక్కులవాడు, వడ్డీకాసులవాడు, ఆశ్రితజనోద్ధారకుడు, పిలిచిన పలికే పెన్నిధి, ముముక్షువులకు ముక్తినిచ్చే చింతామణివంటివాడు, చదువరులకు సమస్తైశ్వర్యాలను యిచ్చి ఎల్లప్పుడూ మనలను రక్షిస్తుంటాడు.

ఈ గ్రంథరాజము చదివినవారికి, చదివించినవారికి, కరుణా మయుడగు ఆ శ్రీనివాసుడు సిరి, సంపదలనిచ్చి, వెతలను బాపి, పుత్ర పౌత్రాది పర్యంతము తరింపజేస్తాడు. ఆయన కరుణా కటాక్షములకు ఇది కరదీపిక.

శ్రీమన్నారాయణ స్వరూపుడయిన శ్రీవేంకటేశ్వరస్వామివారి దివ్య చరితము, లీలలు, మహాత్మ్యములు, బొమ్మలతోసహా ముద్రించి, మీకు అందించిన శ్రీ విజయలక్ష్మీ పబ్లికేషన్స్‌వారు అభినందనీయులు.

ఈ గ్రంథ రాజమును రచించమని నన్ను ప్రోత్సహించిన శ్రీ శిగిరిశెట్టి వేంకటేశ్వరరావుగార్కి, శ్రీ కొల్లి ముసలారెడ్డిగారికి కృతజ్ఞతలు.

– గ్రంథకర్త

# విషయసూచిక


1) నైమిశారణ్యము యొక్క ప్రాధాన్యత.

2) సూతమహాముని, శౌనకాదులకు సృష్టిక్రమము మరియు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యచరిత్రను తెలుపుట.

3) సూతమహాముని ముందుగా సృష్టిక్రమము మరియు శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యచరితము వివరించుట

4) నారదుడు బ్రహ్మలోకమునకు వెళ్ళుట

5) భూలోకమునందు శాంతి కొరకు మునిపుంగవులు యజ్ఞము చేయుట, నారదుని ఆగమనము

6) మునీశ్వరులు త్రిమూర్తులను పరీక్షించుటకై భృగుమహామునిని పంపుట.

7) భృగుమహర్షి బ్రహ్మవద్దకు వెళ్ళుట

8) భృగుమహర్షి శివుని దర్శించుట

9) భృగుమహర్షి శ్రీ వైకుంఠంలో శ్రీహరిని దర్శించుట

10) భృగుమహర్షి శ్రీ వైకుంఠములో శ్రీహరి వక్షస్థలమును తన్నుట

11) శ్రీలక్ష్మీదేవి శ్రీవిష్ణుదేవునిపై అలకచెంది కొల్హాపురము చేరుట

12) భార్యావియోగపు బాధతో శ్రీ విష్ణుమూర్తి భూలోకమునందలి శేషాద్రికి ప్రయాణము

13) శేషాద్రి యొక్క చరిత్ర

14) శ్రీలక్ష్మీదేవి కొరకు నారాయణుని అన్వేషణ

15) శ్రీమన్నారాయణుడు వైకుంఠము వదలి వల్మీకమునందు నివసించుట

16) నారదుడు, బ్రహ్మకు - పుట్టలోగల శ్రీహరియొక్క దీనావస్థను వివరించుట









17) బ్రహ్మదేవుడు - శంకరునికి శ్రీహరి విషయము చెప్పుట

18) శంకరుడు - బ్రహ్మ శ్రీలక్ష్మీదేవి వద్దకు వచ్చి శ్రీహరిని గురించి చెప్పుట

19) శ్రీలక్ష్మీదేవి గొల్లభామగా మారి గోధేనువులను చోళరాజునకు విక్రయించుట

20) గొల్లవాడు గొడ్డలిచే శ్రీనివాసుని కొట్టుట, చోళరాజునకు శాపము ఇచ్చుట

21) శ్రీమహావిష్ణువు శ్వేత వరాహరూపము ధరించిన కథ

22) వకుళాదేవి వృత్తాంతము (కథ)

23) శ్రీనివాసుని వకుళమాలిక సంధించుట

24) శ్రీమన్నారాయణుడు వరాహస్వామిని దర్శించుట

25) శ్రీ పద్మావతీదేవి జననము

26) శ్రీ పద్మావతిదేవి పూర్వజన్మ వృత్తాంతము

27) నారదుడు పద్మావతి వద్దకు వచ్చి హస్తరేఖలు చూచుట

28) పద్మావతి వివాహము గురించి సమాలోచన

29) శ్రీనివాసుడు వేటాడబోయి పద్మావతిని చూచి మోహించుట, పద్మావతి శ్రీనివాసుని రాళ్ళతో కొట్టించుట

30) పద్మావతి వృత్తాంతమును వకుళాదేవికి శ్రీనివాసుడు తెలియజేయుట

31) శ్రీనివాసుడు ఎరుకుల సానియై సోది చెప్పుట

32) వకుళమాలిక నారాయణపురమున ఆకాశరాజును కలుసుకొనుట

33) ఆకాశరాజు శ్రీనివాసునకు శుభలేఖ వ్రాయుట

34) శ్రీనివాసుడు ఆకాశరాజునకు ప్రత్యుత్తరము వ్రాయుట

35) శ్రీనివాసుడు కుబేరునకు ఋణపత్రము వ్రాసి యిచ్చుట

36) శ్రీనివాసుని మంగళస్నానము చేయించుటకు కొల్హాపురములోనున్న శ్రీలక్ష్మీదేవిని తీసుకొని వచ్చుటకు సూర్యుని పంపుట

37) శ్రీనివాసుడు తన కులదైవమును పూజించుట
38) శ్రీనివాసుడు తన బంధువులకు భోజన సదుపాయములు గావించుట
39) శ్రీనివాసుడు ఆకాశరాజు పట్టణమునకు ప్రయాణ సన్నాహములు
40) దారిలో శుకమునీంద్రుని ఆతిధ్యము
41) ఆకాశరాజు పద్మావతిని ఇచ్చి, శ్రీనివాసునికి పరిణయము గావించుట
42) శ్రీనివాసుడు పద్మావతి అగస్త్యాశ్రమమున నివసించుట ఆకాశరాజు మోక్షము చెందుట
43) తొండమానుడు, శ్రీనివాసునికి ఆలయము నిర్మించుట, తొండ మానుని పూర్వజన్మ వృత్తాంతము
44) బ్రహ్మ శ్రీనివాసునకు బ్రహ్మోత్సవము చేయించుట
45) కూర్మడను బ్రాహ్మణుని చరిత్రము
46) తొండమానుడు శేషాద్రి చేరి శ్రీనివాసుని అర్చించుట
47) కుమ్మరదాసునకు మోక్షమిచ్చుట
48) తొండమానునికి వరము ఇచ్చుట
49) శ్రీనివాసుడు శ్రీలక్ష్మీదేవిని ఎడబాసిన విధము పద్మావతికి చెప్పుట
50) లక్ష్మీదేవి పాతాళలోకమున తపము చేయుచుండ కొల్హాపురమున శ్రీనివాసుడు వెదుకుట
51) అశరీరవాణి శ్రీనివాసునకు తపము చేయుమని పలుకుట
52) ఊర్వశి, రంభాదులు శ్రీనివాసుని తపస్సు భంగపరచుట
53) లక్ష్మీదేవి శ్రీనివాసుని వక్షమందు చేరుట
54) శుకుడు సూర్యునకు సృష్టి, స్థితి, లయముల తెల్పుట
55) లక్ష్మీదేవి శుకాశ్రమము చేరుట
56) కలియుగమున వేంకటాచలమని పేరు
57) సప్తపర్వత నామములు







58) తీర్థముల మహాత్మ్యము
59) శ్రీ తిరుమల స్థలపురాణము
60) స్థల పురాణాలు - వాటి రచయిత
61) శ్వేత వరాహ కల్పాన్ని గురించిన కథా విశేషాలు
62) ఇతర విశేషాలు
63) ఆలయ శిల్పకళ
64) శ్రీ తిరుమల ఆలయం పవిత్రోత్సవం
65) శ్రీ వేంకటాచలం - ప్రాచీనత
66) శ్రీ వేంకటాచల మహాత్మ్యంలో శ్రీ వేంకటేశ్వర వైభవం
67) శ్రీ వేంకటాచలానికి గల పేర్లు
68) శ్రీ మహావిష్ణువు వేంకటాచలానికి వచ్చుట
69) శ్రీనివాసుని రూపం
70) శ్రీస్వామివారి పుష్కరిణి
71) శ్రీవారి చరిత్ర ఏడుకొండలవాడు శ్రీ వేంకటేశ్వరుడు
72) సప్తగిరులు - కలియుగసిరులు
73) శ్రీవారి సుప్రభాతసేవ
74) శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల గురించి
75) శ్రీవారి హుండీ
76) శ్రీవారి ఆభరణాలు
77) శ్రీవారి ప్రసాదం
78) తిరుపతి - లడ్డు
79) శ్రీస్వామివారి నిత్యపూజలో సుశిక్షితులు శ్రీ వేంకటరమణ దీక్షితులు
80) శ్రీ వేంకటేశ్వరస్వామివారి సుప్రభాతం మరియు గోవింద నామాలు

## 1. నైమిశారణ్యము యొక్క ప్రాధాన్యత







శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యచరితము

మన భారతదేశము వేదకాలమునుండి ఎంతో ప్రాముఖ్యత కలిగి యున్నది. పురాతనమునుండి సిరి సంపదలతో, పాడిపంటలతో తుల తూగుచూ, ఇచ్చట నివసించెడి ప్రజలు కూడా, ధర్మార్థమోక్షకాములై, నీతిమంతులై, సంచరించుచూ నివసించెడివారు. దేశము యొక్క ఉత్తరదిక్కున ఎత్తైన హిమాలయ పర్వతములు, తూర్పు, పడమర, దక్షిణ దిక్కులయందు మహాసముద్రములతో విరాజిల్లుతూ వున్నది. సింధూ, గంగా, బ్రహ్మపుత్ర, గోదావరి, కృష్ణా మొదలగు నదులు, ప్రవహించుచున్నందున దేశము సుభిక్షముగా విరాజిల్లుతూ వున్నది.

మహాశిల్పుల పనితనమునకు, మచ్చుతునకలుగా నున్న దేవాలయములు, మొదలగు వానితో దేశము శోభాయమానముగా ఉండెడిది, ఎచ్చట చూచిననూ దైవపూజలే, ఎచ్చట వినిననూ పుణ్య కథాశ్రవణములే, ఎచ్చట మెట్టిననూ ఆధ్యాత్మిక చింతనలే. ఇక్కడ గల భయంకర అరణ్యములయందు అనేకమంది మునీశ్వరులు, ఆశ్రమములను నిర్మించుకొని, మోక్షకాముకులై, తపస్సు చేసుకొనుచుండెడివారు. చక్రవర్తులు, రాజులు, ప్రజలను చక్కగా పరిపాలించుచూ, మధ్యమధ్య ఆయా మునీశ్వరులను సందర్శించి, వారి ప్రబోధములు వినుచూ ఉత్తేజితులయ్యెడివారు.

ఆర్యనాగరికతకు పుట్టినిల్లు అయిన మన భరతఖండమునకు ఉత్తర భాగమున గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిమాలయ పర్వతశ్రేణులలో అతి సుందరమైనట్టి ఆహ్లాదకరమైనట్టి- పవిత్రమైనట్టి భూభాగమునందు "నైమిశము" అను పేరున ప్రసిద్ధమైన ఒక అరణ్యము కలదు.

అది మహాఋషులు తపస్సు చేసుకొని సిద్ధి పొందుటకు యెంచుకున్న ప్రశాంత వాతావరణముగల ప్రదేశము. అట్టి నైమిశారణ్యములో ఋషిశ్రేష్ఠులు, ఆశ్రమములను నిర్మించుకొని, ప్రతినిత్యము భారత, రామాయణాది పురాణ పఠనములు, వేద పారాయణములు, సకలశాస్త్రములు, అష్టాదశ పురాణ శ్రవణాది కాలక్షేపములతో విరాజిల్లు చుండెడివారు.

అటువంటి నైమిశారణ్యమునందు వ్యాసమహాముని శిష్యుడయిన సూతులవారు, ఒక ఆశ్రమము నిర్మించుకొని, తన శిష్యులగు, శౌనకాదిముని

పుంగవులకు, సుదూర ప్రాంతముల నుండి వచ్చిన మునికుమారులకు అనేక పౌరాణిక కథలను, భగవన్మాహాత్మ్యములను, సకల ధర్మశాస్త్రములను సోదాహరణముగ తెలిపి, వారి సంశయములు నివృత్తి చేయుచుండెడివారు. అనేక ధార్మికాంశములతో ఆయన శౌనకాదులకు సర్వపురాణములు వినిపించుచుండిరి.

ఒకనాడు శౌనకాది మునిపుంగవులు, సూతులువారు దర్భాసనులై కుశల ప్రశ్నలతో, ఇష్టాగోష్టి జరుపు సమయములో ఋషులు సూతుల వారితో ఇట్లు అడిగిరి. ఓ మహానుభావా ఇపుడు కలియుగము జరుగుచున్నది కదా దీనికి పూర్వము సృష్టిక్రమము తెల్పి, తర్వాత ఈ కలియుగంలో పరమ పావనమైనట్టియు, సకల యిష్టార్థ సిద్ధియైనట్టియు పుణ్యక్షేత్రము యేది? శ్రీమన్నారాయణుడు భూలోకమునకు మానవుల పూజలు పొందుటకు భూతలమునకు విచ్చేయుట, అదియును గాక, "కలౌ వేంకటేశాయనమః" అని కీర్తింపబడు ఆ శ్రీ వేంకటేశ్వరుని జీవిత లీలలను కూడా మాకు కూలంకషముగా తెలియజేయగలందులకు ప్రార్థించుచున్నాము. ఈ మా కోర్కెలను మన్నించి, ఆ చరితమును వివరించుడని కోరిరి.

## 2. సూత మహాముని శౌనకాదులకు సృష్టిక్రమము మరియు శ్రీ వేంకటేశ్వరస్వామివారి చరిత్ర వివరించుట

సూత మహాముని శౌనకాదులకు, సృష్టిక్రమము మరియు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య చరితమును వివరించుట

సూత మహర్షి మందహాసవదనుడై, శౌనకాది మునుల అభీష్టము తీర్చనెంచి, "గురుభ్యోనమః" అని తన గురువర్యులగు వ్యాసమునీంద్రుల వారిని తన మనస్సులో ధ్యానించి ఇట్లు పలికెను.

"ఓ శౌనకాది మునిపుంగవులారా! మీకు అందరకు, ముందుగా ఈ జగత్ సృష్టిక్రమము తెల్పి, ఆ తర్వాత శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య చరితమును, వారి మహత్త్యమును, వివరించుటకు నాకునూ కడు కుతూహలముగానే యున్నది. ఆ దివ్య చరితము పరమ పవిత్రమైనది. వినునది మీరు అందరునూ, చెప్పెడివాడను నేనూ, మనమందరము ధన్యులము కాగలము.

అని పలికి సూతులవారు, ముందుగా ఈ సృష్టిక్రమము గూర్చి యిట్లు చెప్పుటకు ఆరంభించెను.









3. సూత మహాముని ముందుగా సృష్టిక్రమము మరియు శ్రీవేంకటేశ్వరస్వామివారి దివ్యచరితము వివరించుట

## ఓం

## కలౌ శ్రీ వేంకటేశాయ నమః

జగత్ సృష్టి ప్రారంభమైన నాటినుండి ఈనాటి వరకూ ఎన్నెన్నో యుగాలు, మహాయుగాలు, మన్వంతరాలు జరిగినవి.

కృతయుగం 17 లక్షల 28 వేల సంవత్సరాలు

త్రేతాయుగం 12 లక్షల 99 వేల సంవత్సరాలు

ద్వాపరయుగం 8 లక్షల 64 వేల సంవత్సరాలు

కలియుగం 4 లక్షల 22 వేల సంవత్సరాలు

ఈ నాలుగు యుగాలు మొత్తం 43 లక్షల 23 వేల సంవత్సరాలు. ఇది ఒక మహాయుగం. ఇటువంటివి కొన్ని మహా యుగాలు కలిస్తే ఒక మన్వంతరం. అటువంటి మన్వంతరాలు మొత్తం పధ్నాలుగు కలవు. ఇప్పటివరకు ఆరు మన్వంతరాలు జరిగాయి. ఇప్పుడు జరుగుతున్నది ఏడవదైన "వైవస్వత మన్వంతరం."

ప్రతీయుగంలో రాగద్వేషాలవల్ల, అధికార జలదర్పములవల్ల, ప్రకోపించిన దుర్మార్గుల వల్ల, ప్రజలకు ప్రపంచానికి కొన్ని, కొన్ని ఉపద్రవాలు సంభవిస్తుండడం, సకలలోక రక్షకుడైన శ్రీమన్నారాయణుడు భూలోకంలో అవతరించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేస్తుండటం జరుగుతూనే వుంది.

ఈ విషయాన్నే శ్రీకృష్ణ భగవానుడు అర్జునునకు శ్రీమత్ భగవత్ గీతలో ఉపదేశించాడు.

శ్లో॥ అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే
తేషా నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే

ఈ మహాయుగంలోని, కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం గతించిపోవడంతో నేటి కలియుగం ప్రారంభమయింది. శ్రీకృష్ణ భగవానుని







నిర్యాణానంతరము కలియుగం ప్రారంభమయిందని పురాణాలు చెపు తున్నాయి. కలియుగం ప్రారంభమవుతూనే కలిపురుషుడు బయలుదేరాడు.

ఈ కలి పురుషుడు బయలుదేరుతూనే భూమిమీదగల ధర్మదేవతను తరిమికొట్టాడు. అధర్మాలకు, అన్యాయాలకు, అక్రమాలకు, పాపాలకు కారణ మయ్యాడు. స్వార్థపరులు పెరిగారు, వంచకులు విజృంభించారు. సుఖశాంతులు నశించసాగాయి.

కామ క్రోధ లోభ మద మోహ మాత్సర్యాదుల వల్ల యుక్తా యుక్తాలను, ధర్మాధర్మాలను విస్మరించి ప్రకోపించడముతో శారీరక, మానసిక, సాంఘిక, దుఃఖాలు చిలువలు పలువలై విస్తరించసాగాయి.

ఒకరివల్ల ఇంకొకరికి బాధలు, కలుషిత వాతావరణం వల్ల ఆహార, విహార, వ్యవహారాదులు క్రమం తప్పి వ్యాధులు, రోగాలు వ్యాపించాయి. వరదలు, ఉప్పెనలు, సునామీలు, కరువులు మరియు దుష్టమృగాల వల్లనూ ప్రకృతిలో బాధలు సంభవించసాగాయి.

కలి పురుషుని ప్రభావముతో కశ్యపాది మునిపుంగవులు, వారికి గల దివ్య దృష్టితో భూలోక పరిస్థితిని చూచి ఆందోళన పడ్డారు.

ఎక్కడ చూసినా అశాంతి, అరాచకములు, కరువు కాటకములు తాండ విస్తున్నాయి. యుక్తాయుక్త విచక్షణా జ్ఞానము లేక ప్రజలు సంచరిస్తున్నారు. జనులు ముక్తిమార్గము వెదకుకొనలేక శ్లేష్మములో పడ్డ ఈగవలె - సంసార బంధముల నుండి బయటపడి ముక్తులు కాలేకపోతున్నారు. దీనికి తరుణోపాయముగా మహామునులు అందరూ యాగము చేయ సంకల్పించారు.

## 4. నారదుడు బ్రహ్మలోకమునకు వెళ్ళుట

అనంతరము సూతులువారు శౌనకాది మహర్షులతో నారదులవారిని గూర్చి యిట్లు చెప్పనారంభించిరి.

ఓ మునులారా! నారదుడు మహాభక్తుడు. అతడు సాక్షాత్తు బ్రహ్మదేవుని కుమారుడే. భగవద్భక్తులను అభిమానించు నారదుడు సజ్జనుల పాలిట కామధేనువుగా నుండి గర్వముతో పెటపెటగా నుండి వారిని ఒకచూపు చూసి, గర్వపు కోరలను తీసి వినోదించు స్వభావము కలవాడు. నిరంతరము శ్రీమన్నారాయణుని నామస్మరణలతో పరవశుడై గానము చేయుచూ యెచ్చటను ఆటంకము అనునది లేకయే త్రిలోకములలో సంచరించు నారదుని మహిమ శ్రీ మన్నారాయణునికి తెలియును.



నారదునికి లోక కళ్యాణము కొరకు చేయవలసిన కార్యము వివరిస్తున్న బ్రహ్మ







ఒకనాడు నారదుడు తన జనకుడగు బ్రహ్మదేవుని సందర్శించుటకై సత్యలోకమునకు ప్రయాణమై వెడలినాడు.

పద్మాసనమున నాలుగు మోములతో చక్కగా కూర్చొనియున్నాడు బ్రహ్మ, ఆయన భార్య అందాలరాశి, చదువుల తల్లి అయిన సరస్వతీదేవి వీణపై సామగానము చేస్తూ తన భర్త చెంత కూర్చొనియున్నది. ఇంద్రుడు మొదలగు దిక్పాలకులు, సూర్యుడు మున్నగు కాంతులీను గ్రహములూ, అనేకమంది మునులు, ముఖ్యముగా సప్తఋషులు, అప్పటికే ఆ సభలో తమకు అర్హమైన ఆసనముల అలంకరించియుండిరి.

అటువంటి మహాసభకు నారదమునీంద్రుడు విచ్చేసి వినయ పూర్వకముగా తన తల్లిదండ్రులైన బ్రహ్మసరస్వతులకు నమస్కరించాడు. వారు ఇద్దరూ నారదని అనుగ్రహించి దీవించినారు.

నారదమునీంద్రులవారు ఆ సభకు వచ్చుట అక్కడగల సభలోని వారందరకు ఆసక్తికరముగా నుండెను. కారణము యేమనగా నారద మునీంద్రులవారు త్రిలోకసంచారి కదా! ఆయన దేవతలవద్దకు వెళ్ళును. రాక్షసుల వద్దకూ వెళ్ళును. అందువలన అచ్చటగల విశేషములు చెప్పుటలో ఆయన కడు నేర్పరి.

అందువలన నారద ఆగమనం ఆనందకరమగుటచే బ్రహ్మదేవుడు తన కుమారుని ఉచితాసనమునందు అలంకరింపచేసి ఈవిధముగా చెప్పెను.

“కుమారా! నారదా! నీవు మహాభక్తులలో ఒకడవు. లోకోపకార కార్య క్రమములు నిర్వహించుటయందు నీకు గల ఆసక్తి, శక్తి నాకు తెలియును. నీవలన నాకు ఒక మహాకార్యము జరుగవలసియున్నది. అందువలన నీవు అర్హుడవు అని నేను అనుకొంటిని. ఇంతకు ఆ కార్యము యేమనగా.

భూలోకమందు మానవులందరూ దైవభక్తి అనునది కొంచమైననూ లేక, నాస్తిక భావములతో అజ్ఞానాంధకారములో సంచరిస్తూ వున్నారు. మూర్ఖ భావములు కలిగి, ఆ ప్రజలు తమ ఇష్టము వచ్చినట్లు సంచరిస్తూ వున్నారు. చేయరాని పాపములు ఎన్నియో చేస్తూ వున్నారు. తల్లిదండ్రుల మాటలు వారి పిల్లలు వినుట లేదు. భర్తల మాటలకు వారి భార్యలు విలువ ఇచ్చుట లేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=840**

* * *